# సుందరాయణం

రచన : శ్రీ ఐతా చంద్రయ్య

ఆఫీసులో హడావుడి అంతా ఇంతా గాదు. మానేజర్ నుండి ప్యూన్ వరకూ ముఖాలనిండా గంభీరతను పులుముకొని మరీ పనిచేస్తున్నారు.

గుమాస్తాల గుసగుసలు టైపిస్టుల టకటకలలో కలిసిపోతున్నవి. కళ్ళు, చేతులూ ఫైళ్ళమీదున్నా చెవులు, మనస్సులు మాత్రం ఎంక్వయిరీ రూము ప్రాంతంలో తచ్చాడుతున్నవి. ఒక సెక్షన్ ఫైలును ఇంకొక సెక్షనుకు చేర్చాలన్నా ఎంక్వయిరీ రూమును టచ్ చేసుకుంటూ వెళ్తున్నారు ప్యూనులనబడే మేఘదూతలు. తమకు చేతనైనంత, విన్నంత సమాచారం చేరవేస్తున్నారు గుమాస్తాలకు కాళిదాసు కవిత్వానికి తదు పైత్యాన్ని జోడించి. తింటే గారెనేతినాలి, వింటే ఎంక్వయిరీ సమాచారమే వినాలన్నంత ఉత్సాహంగా వింటున్నారు. సెక్షన్ మారుమూలనున్నా గుమాస్తా కూడా చెవుల్ని ప్యూన్లకప్పగించేశాడు.

★ ★ ★

"వాళ్ళిద్దరు దెబ్బలాడుకున్న రోజు మీరు ఆఫీసులో ఉన్నారా ?" ఎంక్వయిరీ ఆఫీసర్ గారు గంభీరానికి అనుమానాన్ని జోడించి ప్రశ్నించారు సీనియర్ మోస్ట్ యు.డి.సి. సుందరంను.

ఎయిర్ కండిషన్‌లో కట్టపడేసిన రూమది. నిశ్శబ్దానికి కొదవలేదు.

"ఉన్నాను సార్ !" అతివినయంగా జవాబిచ్చాడు సుందరం, తమాయించుకొని కూర్చుంటూ.

చకచకా సాగిపోతున్న కలం ఎంక్వయిరీ ఆఫీసరుగారి చేతిలోని తెల్లకాయిదాల్ని నల్లగా మార్చేస్తోంది.

"ఆరోజేం జరిగింది ?" కళ్ళద్దాలనుండి గుచ్చిగుచ్చి చూస్తూ అడిగాడు.

"అలవాటు ప్రకారం ఆరోజుగూడా పది గంటలకే ఆఫీసుకి వచ్చాను, అటెండెన్సు రిజిస్టర్‌లో సంతకం జేసేప్పుడు చూస్తే డిప్యూటి మానేజర్ గారూ, మానేజర్ గారూ ఏదో చిరుబుర్రులాడుకుంటున్నట్లనిపించిందండి, నాకెందుకా సంగతులన్నాని సెక్షనుకు వెళ్ళానండి, ముఖ్యమైన ఫైలొకటి తీసికొని మానేజర్ గారి దగ్గరికి వచ్చానండి సంతకంకోరకు"

"ఎన్ని గంటలకు..." కలానికొక సెకండు రెస్టునిచ్చారు ఆఫీసరుగారు.

వాగ్ధాటిని ఆపి "సుమారు...పదకొండున్నర పన్నెండు మధ్యండి" అని జవాబిచ్చాడు సుందరం.

"ఆ తర్వాత..."

"అప్పటికే ఏవో మాటలంటున్నారండి మానేజర్ గారు, డెప్యూటి మానేజర్ గార్ని కోపంతో"

"ఏం మాటలంటున్నారు ?"

"...నీవు చేసిందానికల్లా నేను కండ్లుమూసుకొని సంతకం పెట్టాలా ? ఈ ఆఫీసుకు హోల్ ఇంచార్జిని నేను, నీవు నా సబార్డినేట్‌వన్న సంగతి మరువగూడదు మిస్టర్ ! ఏ పనైనే, నా ఇష్టముంటే చేస్తాను లేకపోతే లేదు, నీ లిమిట్స్ దాటితే మర్యాద దక్కదు తెలుసా ! అని ఇంకా ఏమేమో అన్నారండి"

"తర్వాత..."

"నీవు ఇష్టమొచ్చినట్లు చేస్తే చూస్తూ ఊరుకునే దద్దమ్మను గాను, నేను మీ కస్టోడియన్ నన్నమాట మరువకండి, ఎస్టాబ్లిష్‌మెంటంతా నా కొప్ప [illegible] మాటమాటికి పేచీలు పెడతారెందుకు, కొంత అర్థంగాని

---

అని అనుకున్నాడు మల్లిక్.

"నాలుగు రోజులకే ఎంత చిక్కిపోయారండి" అంది ప్రేమతో.

"అన్నట్టు మరిచాను...వీరు మా శ్రీవారు శ్రీకాంత్ గారు. మెడికల్ రిప్రజంటేటివ్ గా పనిచేస్తున్నారు" అని మల్లిక్కు పరిచయం చేసి—

వీరు మల్లిక్ గారు "ప్రయాణం బోరుకాకుండా చాల మాట్లాడారు" అని భర్తకు మల్లిక్‌ను పరిచయం చేసింది సునీత.

మల్లిక్ అలాగే నీరు కారిపోయ్యాడు. తొందరగా తేరుకొని షేక్ హాండ్ చేశాడు.

రేపు సాయంత్రం 'టీ' పార్టీకి రండి అని ఆడ్రస్ ఇచ్చి వెళ్ళిపోయ్యారు సునీత, శ్రీకాంత్‌లు.

ప్లాట్ ఫారంపై అలాగే తేలిపోయి చూస్తూవుండి పోయాడు మల్లిక్. తన చేతులోని వార పత్రికపైని [illegible] [illegible] [illegible] [illegible].




ఎల్లప్పుడూ...

ఒలింపిక్

బ్లూ బర్డ్ బనియన్లనే

ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు-638604.


ప్రీవిషన్ పవర్ గూడా నాకు లేదంటారా?...సింపుల్ ...ఒక ఆఫీషియల్‌కు లీవు గ్రాంటు చేయాలన్నా మీ సలహా అడగాలా? నా కామాత్రం అధికారం లేకపోతే ఈ సెక్షన్‌నుగూడా మీరే డీల్ చెయ్యండి, లేదా... నేనేమైనా...లీవు గ్రాంటింగులో గాని మరి దేనిలో నైనా గాని...గుమాస్తాల సెక్షన్ మార్పిడిలో గాని లావాచిపడితే నామీద రిపోర్టుచేసే డ్యూటి మీది. అంతేగాని చీటికి, మాటికి అడ్డువస్తే...మర్యాద దక్కదు...అంటూ ఇంకా ఏమేమో అనుకొచ్చారండి డిప్యూటి మానేజర్ గారు"

"తర్వాతేం జరిగింది? ఆఫీసర్ గారు"

"ఒకరినొకరు ఫూల్, రాస్కెల్...మరింకా అసభ్యకరమైన మాటలనుకొని...ఒకరిపైనొకరు చేయి చేసుకోవడం గూడా జరిగిపోయిందండి. మేము గనక సమయానికి అడ్డు రాకపోతే ఆఫీసులో లంకాదహనం ఐపోయేదండి"

"ముందు ఎవరిపై ఎవరు చేయిచేసుకున్నారు?" రాస్తూనే అడిగాడు.

"ముందు మానేజర్ గారు, డెప్యూటీ మానేజర్ గార్ని చెంపదెబ్బ కొట్టారండి, ఆ తర్వాత..."

"ఇకచాలు. మీరు వెళ్ళవచ్చు"

తక్కువ ఉపన్యాసం గాలించి బయిటికి వచ్చేశాడు సుందరం.

నెక్స్ట్ సీనియర్ యు.డి.సి. భుజంగరావు సమస్కారంతో ప్రవేశించగానే...

"మానేజర్, డెప్యూటి మానేజర్ గార్ల గలభా రోజున మీరు ఆఫీసులో ఉన్నారా?" అని ప్రశ్నించారు ఎంక్వయిరీ ఆఫీసర్ గారు.

సగం కూర్చుండగానే తన స్టేటు మెంటును ప్రారంభించాడు భుజంగరావు.

"డెప్యూటి మానేజర్ గారు తమ హద్దుల్లో ఉండరండీ..." అన్నాడు.

"అది మీకెలా తెలుసు?" నువ్వు నీ హద్దులు దాటుతున్నావన్నట్లుగా ఉంది ఆఫీసర్ గారి ఘోష.

"చాలా కేసులున్నాయ్ సార్! మన ఇన్ఫర్మేషన్ క్లార్కుకు ఎర్న్‌డ్ లీవు సాంక్షన్ చేస్తూ కనీసం మానేజర్ గారి నోటీసుకన్నా తేలేదండి, తానే ఫోర్ మానేజర్ సంతకంతో సాంక్షన్ చేశారండి. ఏమన్నా అంటే ఆ సెక్షనునంతా హెడ్డాఫీసువాళ్ళు నన్నే చూసుకోమన్నారంటారండి. జాయింటు వార్డుగుమాస్తా త్యాగరాజుగార్ని ఎస్టాబ్లిష్‌మెంటు సెక్షన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారండి, అందులో ఏదో లావాచిపడి ఉంటారని మా నమ్మకం సార్. ఆఫీస్ ఫర్నిచర్ కొరకు తన ఫోర్ రైట్ కంట్రాక్టర్ ఎస్టిమేట్సును అప్రూవల్ కొరకు హెడ్డాఫీసుకు చేస్తూ...ఆ లెటర్‌ను ఫైళ్ళమధ్య ఇరికించి మానేజర్ గార్కి తెలీకుండానే మానేజర్ గారి సంతకంతో పంపించారండి..."

"సరే...ఆరోజు ఎవరిని, ఎవరు ముందు కొట్టారు?..." నీ వాగ్దాటికి నేనేం బెదిరిపోను అన్నట్టుగా చూస్తూ అడిగాడు ఆఫీసర్ గారు.

"ముందు డెప్యూటి మానేజర్ గారు, మానేజర్ గార్ని కొట్టారండి చెంపమీద" జవాబిచ్చాడు భుజంగరావు.

ఇంకేమైనా అడిగేదుందా అన్నట్లుగా చూసాడు.

"ఇక మీరు వెళ్ళవచ్చు"

భుజంగరావు బయటపడ్డాడు, అంచలంచలుగా మానేజర్, డిప్యూటి మానేజర్ ఇంకిద్దరు గుమాస్తాల స్టేటుమెంట్సునుగూడా పూర్తిచేశారు ఆఫీసర్ గారు.

ఇంత కథా కమామీషు జరుగడానికొక సంఘటన జరిగివుంది నిన్న అనే తెరవెనుక.

* * *

"గుడీవినింగ్ సార్!"

"గుడీవినింగ్...రండి, రండి! ఏమిటీ విశేషాలు... రోజూ ఆఫీసంతా ప్రశాంతంగానే ఉందిగదా?..." అని ప్రశ్నించారు డెప్యుటి మానేజర్ గారు తమ ఇంటికి వచ్చినవాణ్ణి సాదరంగా కూర్చోబెట్టి.

"ప్రశాంతతకేమి లెండి?...గంగమ్మ మెత్తనిదే కాని గట్టిక గట్లే కోసేస్తుందన్న సత్యం నేను చెప్పాలా?..." సుందరం మాట పూర్తికాకుండానే ...నల్గురైదుగురు గుమాస్తాలు ప్రవేశించారు.

ఇదసలు నా ఇల్లా లేక ఆఫీసా? అన్న అనుమానం గూడా రాకపోలేదు డెప్యూటి మానేజర్ గార్కి.

"ఆరెరె మీరంతా వచ్చేశారే...ఏమండి విశేషాలు. ఐదు గంటలదాకా ఆఫీసులో ఉన్నాంగదా మనమంతా? ప్రశ్నించారు ఆశ్చర్యంతో. "ఏదో...మీ విషయమే... మాట తోచింది చెబుతామని"... సణిగాడు సుందరం. తర్వాత వచ్చిన వాళ్ళంతా తన సలహా మీదనే వచ్చేశారని చెప్పక చెపుతున్నట్లుగా అందరివైపు చూశాడు.

"మానేజర్ గారి గొడవంటారా...? ఏదో...చత్రీ కాపాష్ గాడీ..." అన్నారు. ఆ గొడవ ఇప్పుడెందుకన్నట్లుగా. "అదేలాగండి?...మీ పరిస్థితి చూస్తే మాకే ఆదోళా ఉంది. ఎంత మానేజరైతే మాత్రం మీరు చేసే ప్రతి పనికి అడ్డు తగలాలా? తనను కన్సల్ట్ చేయకుండా మీరీరోజు త్యాగరాజు ఎస్టాబ్లిష్మెంటు సెక్షనుకు మార్చారని నలుగురిలో చెపుతూ రుసరుసలాడటమెందుకు? స్టాఫ్ విషయాలు మీరే చూడాలని హెడ్డాఫీసు ఇన్స్ట్రక్షన్స్ ఉండగా అతన్నెందుకు కన్సల్ట్ చేయాలి? ఏదో మాట వరుసకని ఊరుకున్నాడా? లేదు...డప్పు పట్టుకొని చాటించేశాడు ఆఫీసంతా. మాకైతే ఇలాంటి విషయాలు నచ్చవండి" అని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు, సుందరం.

"అవునుసార్! మీకు తెలీదుగాని...రోజూ మీరు చేసే ప్రతి పనిలో ఆయన జోక్యం చేసుకొని స్టాఫ్ ముందు మీమీద చెడ్డ అభిప్రాయాన్ని కల్గించే విధంగా మాట్లాడుతాడు. ఇప్పటికే మీమీద కొందరి అభిప్రాయం మారిపోయింది" అన్నాడొక గుమాస్తా.

గుమాస్తాలతో కలిసి వచ్చిన పురప్రముఖుడు రాజేశ్వర్, నిజంగా నేనెన్నో సార్లు విన్నాను మీ ఆఫీసు విషయాలు బయట మార్కెట్లో. ఊళ్ళో ఆడవాళ్ళు గూడా మీ ఆఫీసు విషయాలను కబుర్లుగా చెప్పుకుంటూ వ్యాఖ్యానాలు చేస్తున్నారు సార్! మీరు రెకమెండ్ చేసే ప్రతి కాంట్రాక్టుకూ ఎంతో కొంత జేబునింపుకుంటారనిగూడా విన్నానండి. మీరైతే అలాంటివారు గాదు. మీరెందుకిలా అన్యాయంగా బజారు పాలౌతున్నారో అర్థం కావడం లేదండి అని తమకు తెల్సిన విషయాల్ని విన్నవించి చక్కా వెళ్ళిపోయాడు.

"ఇదంతా ఆ మానేజర్ పనే. అనవసరంగా మీ మీద నిందలు మోపి హెడ్డాసువాళ్ళ నోటీసుకు తేవాలని ఆయన ఐడియా. మరి దీనితో ఆయన బావుకునేదేమి లేకపోయినా ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడో తెలీదు. విచారాన్ని వ్యక్తం చేశాడింకొక సీనియర్ గుమాస్తా రాజశేఖరం. "ఎందుకా? డెప్యూటి మానేజరిగార్ని ట్రాన్స్ఫర్ చేయించి వేరే ఓ దద్దమ్మను వేయించుకుంటే తన ఆటలన్నీ హాయిగా ఆడించుకోవచ్చుని" అసలు బ్రహ్మరహస్యమిది అన్న ధోరణిలో పలికాడింకొక గుమాస్తా.

అంతలోకే వచ్చిన కాఫీలను సేవించ నారంభించారు. "నిజమే! అంతే అయ్యుంటుంది" అని బయటికే అనేశారు డెప్యూటీ మానేజర్ గారు.

"అయ్యుంటుందేమిటి సార్?... ఖచ్చితంగా రోజూ చచ్చేవాడికి ఏడ్చేదెట్లాసార్? ఇదేదో తేల్చుకోవాలి. ఏదో...మీరంటే అభిమానం కాబట్టి, అన్యాయం అలాఅలా వెర్రితలలు వేసి తిరుగుతుంటే సహించలేక, మా అభిప్రాయాల్ని విన్నవించుకుందామని వచ్చాం సార్" అని తాము వచ్చిన సంగతిని బయట పెట్టాడు సుందరం.

# వరకట్న నిర్మూలన

రచన :
" ప్రవీణ్ సుశ్రీ "

నేటి రోజుల్లో వరకట్నం అనేది అంటు జాడ్యంలా అంతటా ప్రాకిపోయింది. ఈ పిశాచం భయభీతుల్ని కుండా మూలంగా మధ్య తరగతి వారెందరో అహుతి అవుతున్నారు. ఈ పిశాచ పైశాచిక చర్యలవలన ఎంతో మంది ఆడపిల్లలు ఆడపిల్లల తల్లిదండ్రులూ తమ ప్రాణాలనే కోల్పోతున్నారు.

మగపిల్లల తల్లిదండ్రులకు ఫర్వాలేదుగాని ఆడపిల్లను కన్న తలిదండ్రులే ఈ వరకట్న పిశాచానికి బలై పోతున్నారు. ఆడపిల్లలను కనడమే ఒక మహాపాపంగా తలుస్తున్నారు. మగపిల్లల తలిదండ్రులకు వెనుక ఆడపిల్లలున్ననూ వారు ఈ విషయాన్ని పూర్తిగా మర్చిపోయి. కట్నంకోసం తహతహలాడుతుంటారు.

ఇంకొక విషయమేమంటే తమ కొడుకుని పశువుగా సంతలో అమ్మినట్లుగ అమ్మి, ఆ వచ్చిన కట్నం డబ్బులతో తమ కూతురు పెండ్లి జరుపుతున్నారు. కొందరు ఆ కట్నమే మరలా ఇంకొకరికిచ్చి, ఇదంతా చూస్తుంటే పెండ్లి అనునది భయంకర వ్యాపారంగా తయారైందని చెప్పాలి. వివాహం అంటే ఎంతో పవిత్రమైందిగా తలుస్తారు గానీ ఈ కట్నం ఇచ్చి పుచ్చుకోవడంలో ఇది ఒక వ్యాపారంలాగే తయారైందే కాని ఇందులో పవిత్రత లేదు.

ఈ కట్నాలు ఇచ్చి పుచ్చుకోవడం అనునది ఎక్కువగా హిందువులలోనె వుందని నేను గట్టిగ చెప్పగలను. క్రైస్తవులలో ఈ కట్నాలు అనునది అరుదు,

మన ప్రభుత్వం ఈ బిల్లు పాస్ చేసి ఎన్నో సం॥లు ఐనప్పటికీ ఇది ఇంకా రూపుమాసిపోలేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మిగతా రాష్ట్రాలలో ముఖ్యంగా బీహారు, ఉత్తర ప్రదేశ్ లలో ఇపుడిపుడే దీన్ని అను గంటూ రూపుమాపడానికై కఠిన చర్యలు ఇంకా తీసుకుంటున్నట్లుగ మనం పేపర్లలో చూస్తున్నాం! గాని మన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అటువంటి కఠినచర్యలు ఇంకా తీసుకొనక పోవడం అనునది చాలా విచారించ దగ్గ విషయం. కాకపోతే! ఈ ఎమర్జెన్సీ పెట్టిన తర్వాత మాత్రం హెచ్చరికలు చేయడం జరుగుతూంది, ఏదైనా మంచి జరిగిందంటే ముందు ఇతర రాష్ట్రాలలో జరుగుతూంది.

ఈమధ్య ఢిల్లీ మొదలగు ప్రాంతాలలో కొంతమంది యువకులు మేము కట్నాలు తీసుకోమని, యువతులు మేము కట్నం తీసుకొనువారిని వివాహం చేసుకోమని ప్రతిజ్ఞలు చేశారట. మరి మన ఆంధ్రలో అలా ధైర్యంగా ముందుకు వచ్చే ఆదర్శవంతులైన యువతీ యువకులే కరువైయ్యారా? కందుకూరి వీరేశలింగం మొదలగు సంఘ సంస్కర్తలు పుట్టిన మన తెలుగు గడ్డనె ఇటువంటి త్యాగమూర్తులు కరువైయ్యారంటే ...ఇంకేమనుకోవాలి? చెప్పుకుంటే సిగ్గుగూడా.

ఈమధ్యనె 'సంజయసేన' అని ఒకటి బయలుదేరిందని, వారు జరిగే పెండ్లిండ్లదగ్గరకు వెళ్ళి కట్నం పుచ్చుకుంటున్నా! ఇస్తున్నా పట్టుకుంటున్నారని పేపరు వార్త! ఇది మంచిదే! ఈ సంజయ్ సేన ద్వారా

---

డ్యూటీ మానేజర్ గారికేమీ పాలుపోవడంలేదు. ఎదుటి నారంతా తమ దారి తాము చూచుకుంటున్నారు. గుడ్ నైట్ లు చెప్పుకుంటూ.

* * *

మానేజర్ గారింట్లో...

" నమస్కారం "తో ప్రత్యక్షమయ్యాడు భుజంగరావు...అతని బృందంతో సహా. నమస్కారం, నమస్కారం...ఏమిటీ ఇందరికీ ఒకేసారి వచ్చిందే నామీద దయ." అన్నారు, ఫ్యామిలీతో సినిమాకు బయలుదేర బోతున్న మానేజర్ గారు. కొంచెం ఆశ్చర్యాన్ని మొహం మీద పులుముకొని స్వర్గాని కెళ్ళినా సవతిపోరు తప్పదా! అనుకున్నాడు. పానకంలో పుడకలా మారిన వారిని చూస్తూ కుర్చీలు చూపించారందరికి కూర్చోమంటూ.

" మీతో కొంచెం మాట్లాడాలి..." నసిగాడు భుజంగరావు. కొంపదీసి సమ్మెలాంటిది కాదుగదా అని " దానిదేముండి, మాట్లాడండీ...ఫరవాలేదు " అనేశారు మానేజరుగారు. ముచ్చెమటల్ని చేతిగుడ్డతో తుడుచుకున్నారు. " బాస్నా! మరి సినిమా! " మానేజరుగారి పుత్రరత్నం ఇక్షీ చేశాడు. (సశేషం)